VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 101
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
మంగళవారం 26 ఆగష్టు 2025

# మహిళల సహకారంతో స్త్రీ శక్తి గ్రాండ్ సక్సెస్

**● ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్ ● స్త్రీ శక్తి బస్సులకు రెండు వైపులా బోర్డులు పెట్టండి ● ఆర్టీసీపై సమీక్షలో సీఎం చంద్రబాబు**



**అమరావతి,కలంకౌంటర్ :** మహిళల సహకారంతో స్త్రీ శక్తి పథకం గ్రాండ్ సక్సెస్ అయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆర్టీసీపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. స్త్రీ శక్తి పథకం అమలు ఎలా జరుగుతుందని ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆక్యుపెన్సీ రేషియో ఎంత మేర పెరిగిందని ఆరా తీశారు. స్త్రీ శక్తి బస్సుల్లో సీట్ల కోసం పోటీ పడే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఎదురువుతున్నాయా..? అని ముఖ్యమంత్రి అడిగారు. స్త్రీ శక్తి పథకం అమలు చేసినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని అధికారులు చెప్పారు. గతంలో ఆక్యుపెన్సీ రేషియో 68 నుంచి 70 శాతంగా ఉండేదని.. ఇప్పుడు 60 డిపోల పరిధిలో తిరిగే బస్సుల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియో వస్తోందని.. అలాగే 13 జిల్లాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో బస్సులు తిరుగుతున్నాయని అధికారులు వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సందర్భంగా సీట్ల కోసం ఇబ్బందులు.. గందరగోళం వంటి సంఘటనలు తలెత్తడం లేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అంతే కాకుండా.. ఉచిత బస్సు వెసులుబాటును మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని... అవసరమైన మేరకే ప్రయాణాలు చేస్తున్నారని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..”ఏపీ మహిళల్లో చైతన్యం ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం ఎలాంటి పథకాలను తెచ్చినా.. వాటిని సద్వినియోగం చేస్తారు. ప్రభుత్వం అందించే పథకాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందుతారు. అందుకే తాను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పటి నుంచి మహిళలకు ప్రత్యేక పథకాలు ఇవ్వడానికి ఆసక్తి చూపిస్తా. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంభన కల్పిస్తే.. ఇప్పుడు స్త్రీ శక్తి ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాం. ఒకప్పుడు బాలికా విద్యను ప్రొత్సహించేందుకు సైకిళ్లు ఇచ్చాం. ఇప్పుడు విద్యార్థినులు, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కానుకగా ఇచ్చాం. దీని వల్ల బస్ పాసుల కోసం క్యూ లైన్లల్లో నిల్చొనే శ్రమ తప్పింది. ఆర్టీసీ బస్సుల్లో వెళ్తే భద్రత కూడా

- 2లో

# రాష్ట్రంలో రైతులకు ఎరువుల కొరత ఉండదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ

**● 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల అంచనా వేశాం, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని వెల్లడి ● ఎరువుల కొరత రాకుండా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ సిద్ధం ● గోదావరి వరదలతో సమస్యలు తలెత్తినా, ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది ● ఆగస్టు నెలలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయి, మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒరిస్సా పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయి. ● ప్రస్తుతం రాష్ట్రంలో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయి, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దు**



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలోని రైతులకు ఎరువుల సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పంటలకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఖరీఫ్ 2025 సీజన్‌లో ఎరువుల అవసరం, సరఫరా, నిల్వలు, కేంద్రం–రాష్ట్రం సమన్వయం, రైతులకు ఇచ్చిన హామీలపై మంత్రి అచ్చెన్నాయుడు విస్తృతంగా వివరణ ఇచ్చారు. ఖరీఫ్ సీజన్‌కు 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరంగా అంచనా వేయబడి, ఇప్పటి వరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి చేరాయని తెలిపారు. అందులో యూరియా, డీఏపీ , ఎంఓపీ, ఎస్ఎస్‌పీ, కాంప్లెక్స్ ఎరువులు కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నులు రైతులకు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రం మొత్తం రైతుల అవసరాలను బట్టి జిల్లాల వారీగా సరఫరాలను సక్రమంగా పర్యవేక్షిస్తున్నామని వివరించారు.

**బఫర్ స్టాక్ ఏర్పాటు - భవిష్యత్ ప్రణాళిక..** రైతులకు ఎరువుల కొరత రాకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ ఉంచిందని మంత్రి తెలిపారు. గోదావరి వరదల వల్ల కొన్ని ప్రాంతాల్లో రవాణా సమస్యలు తలెత్తినప్పటికీ, రైతులకు ఎరువులు సమయానికి అందేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇంకా 79,633 మెట్రిక్ టన్నులు డిపోలలో నిల్వగా ఉండగా, అవసరమైన ప్రాంతాలకు తరలింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

**కేంద్రం - రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంపిణీపై కఠిన పర్యవేక్షణ..** ఎరువుల సరఫరాలో కేంద్రం%–%రాష్ట్రం సమన్వయంతో 50:50 నిష్పత్తిలో పంపిణీ జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం నుండి ఇప్పటి వరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 0.47 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతున్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయని, మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒరిస్సా పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయని వివరించారు. రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం iFMS (Integrated Fertilizer Management System%) ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ఈ విధానం వల్ల ఎరువుల నిల్వలు, అవసరాలు, పంపిణీపై రియల్ టైమ్ సమాచారం అందుతుందని చెప్పారు. జిల్లా స్థాయి అధికారులు, సహకార సంఘాలు,

- 2లో

# స్మార్ట్ రైస్ కార్డులు ఎంతో ఉపయోగం

## –రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్





**పెనమలూరు,కలంకౌంటర్ :** రాష్ట్రంలో చౌక దుకాణాల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులు పొందుట కోసం స్మార్ట్ రైస్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు సోమవారం రాష్ట్ర మంత్రి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ సౌరబ్ గౌర్ , సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ లతో కలసి పెనమలూరు నియోజకవర్గం లోని పోరంకి బిజేఆర్ నగర్ లో లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి వారికి స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పోరంకి డీలర్ సిహెచ్ దుర్గారాణి చౌక దుకాణాన్ని తనిఖీ చేసి అందులో ఉన్న స్టాకు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొనిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పౌర సదపరాల శాఖలో అనేక సంస్కరణలు చేపట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో కొత్తగా ఒక కోటి 46 లక్షల గృహాలకు గాను 4.42 కోట్ల స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ స్మార్ట్ రైస్ కార్డు వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని, ముఖ్యంగా పారదర్శకంగా

- 2లో

# ఎం ఎల్ ఏ మండలి ఆవిష్కరణ



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** కృష్ణా జిల్లా అవనిగడ్డ లో ఎం ఎల్ ఏ మండలి బుద్ధ ప్రసాద్ కలం కౌంటర్ దినపత్రిక వినాయక చవితి వ్రత కల్పం బుక్స్ ఆవిష్కరణ చేశారు.

# వినాయక చవితి వ్రత కల్పం బుక్స్ ఆవిష్కరించిన ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి,కలంకౌంటర్ :** అనకాపల్లి ఎంపీ సి ఎం రమేష్ కలం కౌంటర్ దినపత్రిక వినాయక చవితి వ్రత కల్పం బుక్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ దాడి రత్నాకర్ , బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరావు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లంకిశెట్టి కార్యాలయంలో



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** సీనియర్ న్యాయవాది , అగ్ని ప్రమాద బాధితుల బంధువు లంకిశెట్టి బాలాజీ కార్యాలయంలో కలం కౌంటర్ దినపత్రిక వినాయక చవితి వ్రత కల్పం బుక్స్ పంపిణీ చేసిన రవికుమార్.

# పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు గా నడికుడి వెంకటేశ్వరావు





**పల్నాడు జిల్లా,కలంకౌంటర్ :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్. అండ్. బి బంగ్లా నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరావు,ప్రధాన కార్యదర్శి బెజవాడ అదిశేషయ్య,చిత్తూరు హైపవర్ కమిటీ సభ్యులు కంచర్ల దేవరాజు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నడికుడి వెంకటేశ్వరావు ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరావు,ప్రధాన కార్యదర్శి బెజవాడ అదిశేషయ్య మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో కుమ్మర్లు చాలా వెను కబడి ఉన్నారని వారిని సామజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కుమ్మర శాలివాహన సంఘంలో పనిచేసిన వ్యక్తి,కులస్తులతో ఉన్నా అపార సత్సంబంధాలు కలిగిన వ్యక్తి నడికుడి వెంకటేశ్వరావు ను ఈ జిల్లాకి అధ్యక్షులుగా చేస్తే బాగుంటుందనే ఆలోచనతో జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగిందని. ఇదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్లలో,జిల్లాల్లో, నియోజకవం-గలలో,మండలాల్లో పూర్తిస్థాయి కమిటీలు వేస్తూ కుమ్మర్ల సమస్యలపై పోరాతూ కుమ్మర్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ నన్ను నమ్మి పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం కు అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర,వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరావు,ప్రధాన కార్యదర్శి బెజవాడ అదిశేషయ్య కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా జిల్లాలో ఉన్నా ఏడు నియోజకవర్గలు తిరిగి కుమ్మర్ల సమస్యలు తెలిస్కొని వాటిని పరిష్కరించే విధంగా చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాలో ఉన్నా ఏడు నియోజకవర్గలలో,మండలాల్లో పూర్తిస్థాయి కమిటీలు వేసి పల్నాడు జిల్లా కుమ్మర్ల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి కుమ్మర్ల ఐక్యతను చాటుతనని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇందుర్తి వెంకట శివన్నారాయణ,ప్రధాన కార్యదర్శి పిడతల నాగమల్లేశ్వరరావు,కార్యనిర్వాహన కార్యదర్శి బాపనపల్లి శివరాం,కోటప్పకొండ శాలివాహన సత్రం అధ్యక్షులు దొంతుల రంగయ్య,ప్రధాన కార్యదర్శి నవులూరి యలమంద,పిడుగురాళ్ల పట్టణ శ్రీ వెంకటేశ్వర సాయి శాలివాహన కుమ్మర్ల సంఘం పెద్దలు,ఏడు నియోజకవర్గాల,మండలాల,గ్రామాల నుంచి కుమ్మర శాలివాహన సంఘం పెద్దలు,నాయకులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు..

# ఫిర్యాదుదారులకు న్యాయం చేసేందుకు చట్టపరిధిలో చర్యలు - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్





**విజయనగరం,కలంకౌంటర్ :** విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ గారు ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 36 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 11, కుటుంబ కలహాలకు సంబంధించినవి 8, మోసాలకు పాల్పడినట్లు 5, ఇతర అంశాలకు సంబంధించినవి 12 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్బి సిఐ బి.సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ఉత్తమ ఐఏఎస్ అవార్డు రావడం జిల్లాకు గర్వకారణం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గారు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఎంపికైన అధికారులలో ప్రత్యేక ప్రతిభ కనబరచి ఉత్తమ ఐఏఎస్ అధికారిగా జాతీయ స్థాయి అవార్డును ఇటీవల అందుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మంచిపట్టంలోని కలెక్టరేట్ లో యునైటెడ్ ఫోరమ్ ఫర్ యు.ఎఫ్.ఆర్టిఐ ఆధ్వర్యంలో సంస్థ కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్ కలెక్టర్ బాలాజీ ని సన్మానించారు. దేశంలో ఐఏఎస్ అధికారులకు ముస్సోరిలో నిర్వహించిన మిడ్ క్యారియర్ శిక్షణ కార్యక్రమంలో బాలాజీ గారు నాలుగు వారాలపాటు శిక్షణ పొందారు. అన్ని విభాగాల్లో సమగ్ర ప్రదర్శన కనబర్చినందుకు ఆయనను ప్రత్యేకంగా గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా యు.ఎఫ్.ఆర్.టి.ఐ తరఫున జంపాన శ్రీనివాస్ గౌడ్,యు.ఎఫ్.ఆర్.టి.ఐ ప్రతినిధులు కలెక్టర్ బాలాజీ కి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి, తలపాగా ధరింపజేసి , జ్ఞాపికను అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ, "ఈ అవార్డు వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, తన బాధ్యతల నిర్వహణలో మొత్తం జిల్లా యంత్రాంగం చేసిన కృషికి లభించిన గుర్తింపు. ఐఏఎస్ సేవ అంటే కేవలం ఉద్యోగం కాదు, దేశ సేవ చేయడానికి ఒక గొప్ప వేదిక. సమాజ అభివృద్ధికి నేరుగా తోడ్పడే అవకాశం ఇది. యువత దేశ భవిష్యత్తు కోసం ఐఏఎస్ వంటి సివిల్ సర్వీసుల్లో చేరి ప్రజల సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. సత్కార కార్యక్రమం సందర్భంగా జంపాన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి కోసం కలెక్టర్ బాలాజీ గారు అంకిత భావంతో చేస్తున్న కృషి అభినందనీయమని, ఈ అవార్డు ఆయన మేధా సంపత్తి ,సామాజిక అంశాల పట్ల అవగాహన కు లభించినట్టు భావించాలి. అలాగే ఐఏఎస్ గా పది సంవత్సరాలు పాటు అందించిన సేవలు , ఇండియా అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ద్వారా సమాజ ఉన్నతి కోసం చేస్తున్న కృషికి ప్రతిఫలమని పేర్కొన్నారు. "జిల్లా ప్రజలకు ఇది గర్వకారణం. ఈ సత్కారం ద్వారా యువతకు స్ఫూర్తి లభిస్తుంది" అని జంపాన శ్రీనివాస్ గౌడ్ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో యు.ఎఫ్.ఆర్.టి.ఐ. జిలా అ అధ్యక్షులు బయ్యవరపు దుర్గా ప్రసాద్, ఉయ్యూరు మండల కన్వీనర్ బొల్లా శివపార్వతి, ప్రతినిధులు గొల్లపూడి నాగరాజు,చింతా శివ బ్రహ్మేశ్వరరావు,మానేపల్లి దేవి, బత్తుల జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 29వ తారీఖున జాబ్ మేళా



**కందుకూరు,కలంకౌంటర్ :** టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు 29-8-2025 నాడు ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ (APSSDC) కళాశాల వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించబడును. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్, ఏపీఎస్ ఎస్డిసి కోఆర్డినేటర్ ఇమ్రాజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ తదితర కోర్సులు పూర్తిచేసిన కందుకూరు మరియు పరిసర ప్రాంత నిరుద్యోగులు సుమారు 15 ప్రఖ్యాతిగాంచిన కంపెనీలు పాల్గొంటున్న ఈ జాబ్ మేళా ను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఇతర వివరాల కోసం ఈ నంబర్లకి కాల్ చేయవచ్చని తెలియజేశారు. 9848050543,6301543185. ఈ జాబ్ మేళాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, ఏపీ ఎస్ ఎస్ డి సి ప్రతినిధులు జాబ్ మేళా పోస్టర్ ను విడుదల చేశారు.

# 25 వేల రూపాయల ఆర్థిక సహాయం



**కూచిపూడి ( కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** కూచిపూడి వాసవి వనిత క్లబ్ సభ్యురాలిగా కొనసాగుతూ ఇటీవల వికలాంగులపింఛన్ రద్దయిందనే ఆవేదనతో గత వారంలో మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన మేడం లక్ష్మి కుటుంబ సభ్యులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ తరఫున అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ మట్టి ఖర్చుల నిమిత్తం 25వేలరూపాయలు కేటాయించగా కుటుంబ సభ్యులకు గవర్నర్ అన్నం సాయి సునీత స్వయంగాఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఐపీసీఇండోర్ సురేష్, ఆర్ఎస్ అన్నం అశోక్, కూచిపూడి జెడ్ సి ఎండూరు జగన్మోహన్రావు, క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీవలివేటి లక్ష్మి, కూచిపూడి వాసవివనిత క్లబ్ అధ్యక్షురాలు లీలాకుమారి, వాసవి క్లబ్ అధ్యక్షుడుకారుమూరి లక్షాధికారి తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# తల్లికి వందనం పెండింగ్ దరఖాస్తులకు మంత్రి నారా లోకేశ్ ఆమోదం

- 'తల్లికి వందనం' పథకానికి నిధులు విడుదల
- మొత్తం రూ. 325 కోట్లు మంజూరు చేస్తూ లోకేశ్ కీలక నిర్ణయం
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లులకు ఆర్థిక చేయూత
- త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ
- వేలాది కుటుంబాలకు ఆర్థిక ఊరట



**అమరావతి, కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్‌లో 'తల్లికి వందనం' పథకం అమలులో ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ పథకం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిష్కరిస్తూ, రూ. 325 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు త్వరలోనే ఆర్థిక సహాయం అందనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల తల్లులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు 'తల్లికి వందనం' పథకాన్ని రూపొందించారు. పేదరికం కారణంగా పిల్లల చదువులు మధ్యలో ఆగిపోకూడదన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విద్యా రంగంలో తాము చేపడుతున్న సంస్కరణల్లో ఇదొక ముఖ్యమైన భాగమని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తాజాగా విడుదలైన ఈ నిధులతో, పథకం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న లబ్ధిదారులందరికీ త్వరలోనే వారి బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ ఆర్థిక సహాయం విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడటమే కాకుండా, వారి కుటుంబాలకు కూడా కొంతమేర ఆర్థిక ఊరట కల్పిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



**తిరువూరు మండలం పెద్దవరం గ్రామంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేసిన- ఆర్డీవో కే.మాధురి..**

-తిరువూరు,కలంకౌంటర్ :

# ఘనంగా వాసవి జాగృతి క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవం





**నరసరావుపేట,కలంకౌంటర్ :** పట్టణంలోని సత్తెనపల్లి రోడ్ లో గల విజయ్ కళ్యాణ మండపంలో వాసవి జాగృతి స్టార్ ప్రోగ్రాం, నూతనముగా ఏర్పాటు చేసిన వాసవి జాగృతి క్లబ్ నరసరావుపేట 30 మంది లైఫ్ లాంగ్ మెంబర్లు 30 మంది వార్షిక సభ్యులుగా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని గవర్నర్ రంగారత్నశ్రీ చేతుల మీదుగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అధ్యక్షులు తిరువీధి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ కళ్యాణమస్తు కార్యక్రమం పేద ఆర్యవైశ్యులకు ఏడుగురికి ఉచితంగా వివాహం జరిపించుట, గుప్పెడు బియ్యం పథకం అమావాస్య రోజు సేకరించిన బియ్యాన్ని వివిధ కార్యక్రమాల్లో ఉపయోగించుట, ఇంటర్నేషనల్ నుండి అనేక కార్యక్రమాలు తెలియజేస్తూ మున్ముందు ఇంకా అభివృద్ధి పథంలో నడిపించుకుంటూ పేద ఆర్యవైశ్యులకు సహాయంగా ఉంటుందని తెలిపారు. శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు దేవాలయాల అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటారని కొనియాడుతూ ఎన్డీఏ కూటమి మహిళలకు ఉచిత బస్సు సదుపాయం గురించి, ఎన్డీఏ కూటమి నుండి లభించే పథకాల వివరణ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, స్టార్ ప్రోగ్రాం ప్రొసీడింగ్ ఆఫీసర్ తుమ్మల వెంకట సాయి నాగభూషణం, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీలు గ్రంధి హనుమంతరావు, గుడివాడ వెంకట రవీంద్ర కుమార్, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ అన్నవరపు సంచిత, విఎంసీ కార్డు ఇన్చార్జి రంగా చంద్రశేఖర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భవిరిశెట్టి రామారావు, డిప్యూటీ గవర్నర్లు యక్కల సుజాత, ముచ్చర్ల. రామకోటేశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ, క్లబ్ అధ్యక్షురాలు మద్ది అంజనీ దేవి,ప్రధాన కార్యదర్శి నంబూరు లీలా కుమారి, కోశాధికారి ఓబులశెట్టి అనురాధ, తదితర క్లబ్ సభ్యులు ఆర్య సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొల్లు,ఎంపీ బాలశౌరి కృషి మరువలేనిది



**మచిలీపట్నం,కలంకౌంటర్** : స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు అయిన స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి మచిలీపట్నం పార్లమెంట్ ఎంపీ వల్లభనేని బాలసౌరి, మంత్రి కొల్లు రవీంద్ర చేసిన కృషికి మచిలీపట్నం నగర ప్రజలు ఎంతో రుణపడి ఉంటారని పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ అన్నారు.. మచిలీపట్నం క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన ఎంపీ వల్లభనేని బాల సౌరిని సోమవారం డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ తదితర కమిటీ సభ్యులు పట్టాభి స్మారక భవనానికి వెళ్లిపోయిన నిధులను మరల తిరిగి తీసుకువచ్చినందుకు ఎంపీ వల్లభనేని బాల సౌరి కి, మంత్రి కొల్లు రవీంద్ర కు కృతజ్ఞత పూర్వకంగా అభినందించి ఎంపీ వల్లభనేని బాల సౌరిని మచిలీపట్నంలో ఆయన క్యాంపు కార్యాలయంలో కమిటీ సభ్యులు ఘనంగా వేదాశీర్వచనంతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ. త్వరలో ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు, స్వాతంత్ర సమరయోధులు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ కు ఎంపీ వల్లభనేని బాలసౌరి, మంత్రి కొల్లు రవీంద్ర లు భూమి పూజ చేస్తానని చెప్పటం స్వాతంత్ర సమరయోధు డు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు అయిన పట్టాభి సీతారామయ్యను గౌరవించినందుకు నగర ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ పాలకులు పట్టాభి స్మారక భవనానికి ఎన్ ఓ సి ఇవ్వకపోవడం వల్ల స్వర్గీయ పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ తరపున హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది అన్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, బ్యాంకింగ్ సెక్రటరీ నాగరాజులతో చర్చించి నిధులు తీసుకుని వచ్చేందుకు ఎంపీ వల్లభనేని బాలసౌరి చేసిన కృషి ఎనలేనిది అన్నారు. మొదటి విడతగా యూనియన్ బ్యాంక్ ఆరు కోట్ల 50 లక్షలు నిధులు మంజూరు చేసేందుకు ముందుకు రావడం ముదావాహం అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ తో పాటుగా ఏ ఆర్ కె మూర్తి, మోపర్తి సుబ్రమణ్యం, వి ఎస్ ఎస్ ఆర్ శర్మ, వేము కోటేశ్వరరావు, అమర్, దూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, వేమూరి నాగసాయి శర్మ, సురిశెట్టి హరికృష్ణ, వడ్లమన్నాటి మారుతీ దివాకర్, కానుకొలను ఫణి కిరణ్, ఎల్లా వజ్జుల శివశర్మ, శ్రీనివాసరావు, చోడవరపు లక్ష్మీ ప్రసూన్న, అంబటి పూడి నాగలక్ష్మి, సర్వా లలిత కుమారి తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులకు ఘన సన్మానం





**మచిలీపట్నం,కలంకౌంటర్** : ఆగష్టు 15వ ఉత్తమ ఉద్యోగ అవార్డు మంత్రి చేతుల మీదుగా అందుకున్న జిల్లా ఉద్యోగ ఉపాధి శిక్షణా అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ని కృష్ణా జిల్లా ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు మలకాపట్నం గుప్తా సెంటర్ రియల్ ఎస్టేట్ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంనకు గంద్రపు శీనయ్య మాస్టర్ అధ్యక్షత వహించగా పలువురు పెద్దలు మాట్లాడారు..జిల్లా గ్రంధాలయ ఉద్యోగుల సహకార సంఘ అధ్యక్షులు బోకినేలా విజయ్ కుమార్ మాట్లాడుతూ విక్టర్ బాబు కి ఉద్యోగం పట్ల ఉన్న అంకిత భావం గొప్పది అని అదే అవార్డు రావటానికి కారణం అన్నారు.. విశ్రాంతి.. ఎంపీడీఓ పెనుమచ్చ మధు మాట్లాడుతూ కృత్తివెన్ను మండలం స్పెషల్ ఆఫీసర్ గా చేసినప్పుడు వారి ఉద్యోగ బాధ్యతలు చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎం ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జుజ్జవరపు అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి బీడెల్లి మరియకుమార్ గుర్విందపల్లి విజయ్ బాబు న్యాయవాది అద్దేపల్లి నిరంజన్ రావు కొడమంచిలి చంద్రశేఖర్ కొడాలి అజయ్ కుమార్ టీడీపీ సీనియర్ నాయకులు చిట్టూరి యువరాజు బండారు వెంకటేశ్వరరావు (వెంకన్న ) కోలంటి ఏసుదాసు గంద్రపు జీవన్ కుమార్ కొల్లూరి లలిత రాజు కొడాలి యోహాను బండారు సోమేశ్వరరావు మట్టా జయ ప్రకాష్ జూనపూడి గణేష్ బంద్రపల్లి బాబీ మెడికల్ డిపార్ట్మెంట్.. మట్టా ప్రవీణ్ తదితరులు పాల్గొని విక్టర్ బాబుని ఘనంగా సన్మానించారు.

# కర్రి మహేష్ పై సస్పెన్షన్ వేటు వేసిన బండి రామకృష్ణ




**మచిలీపట్నం,కలంకౌంటర్** : కర్రి మహేశ్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఇటువంటి సంఘటనలు జరగటం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు . కర్రి మహేష్ పై వచ్చిన ఆరోపణల పై జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం రద్దు, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంచడం జరిగిందని రామకృష్ణ తెలిపారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కర్రి మహేష్ సభ్యత్వాన్ని రద్దుచేసి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంచుతామని నిజనిర్ధారణ తరువాత పోలీసు వారిచ్చిన వివరాలను రాష్ట్ర పార్టీకి అందజేసి రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు పార్టీ సభ్యత్వం పై పునరాలోచన చేస్తామని అన్నారు. బండి రామకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఎంత పెద్ద నాయకులైనా తప్పు చేస్తే రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉపేక్షించరని తెలిపారు. జనసేన పార్టీలో నిజనిర్ధారణ జరిగే వరకూ సభ్యత్వాన్ని రద్దుచేసి సస్పెన్షన్ వేటు ప్రక్రియ నాలాంటివారికైనా తప్పదని అన్నారు. జనసేన పార్టీ శ్రేణులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని ఏదైనా సమస్యలు ఉంటే పార్టీ పెద్దలకు తెలియజేయాలని అన్నారు.

# బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి



**మచిలీపట్నం,కలంకౌంటర్** : సంఘసంస్కర్త, బీహార్ మాజీ ముఖ్యమంత్రి, బి. సి.ల ఆరాధ్య దైవం స్వర్గీయ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 107వ జయంతిని కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘ నాయకులు సోమవారం స్థానిక వలంద పాలెం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి బి. పి మండల్ అని కొనియాడారు. జమీందారీ కుటుంబంలో జన్మించినప్పటికీ బి. పి మండల్ భారతదేశం మొత్తం పర్యటించి వెనుకబడిన తరగతుల వారి కష్టాలను స్వయంగా తెలుసుకొన్నారు. సంఘసంస్కర్తగా ఆయన సేవలు ఎనలేనివని సుబ్రమణ్యం అన్నారు. పార్లమెంటు సభ్యునిగా, బీహార్ ఏడవ ముఖ్యమంత్రిగా పనిచేశారని తెలియజేశారు.బి. సి ల కోసం మండల్ కేంద్ర ప్రభుత్వానికి 40 సిఫారసులను చేశారన్నారు. సిఫారసుల ముఖ్య ఉద్దేశం జనాభా దామాషా ప్రకారం బి. సి లకు రిజర్వేషన్ కల్పన గా పేర్కొన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం అదే కమిషన్ కు మండల్ కమిషన్ గా నామకరణం చేసి చైర్మన్ గా బి. పి.మండల్ ను నియమించడం జరిగిందన్నారు. సిఫారసులు ఇందిరాగాంధీ దృష్టికి వెళ్ళగా ఆవిడ ఆమోదించలేదని తెలిపారు. దశాబ్ద కాలం తర్వాత అప్పుడు ప్రధానమంత్రిగా ఉన్న విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ విద్య ఉద్యోగాలకు సంబంధించిన రెండు సిఫారసుల ను ఆమోదించడం జరిగిందన్నారు. ఈరోజు ఓ.బీ.సీ కోటాలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్ పొందుతున్న ప్రతి ఒక్కరు స్వర్గీయ బిందెశ్వర్ ప్రసాద్ మండల్ ను రుణపడి ఉంటారని సుబ్రమణ్యం అన్నారు. భవిష్యత్తు తరాల బి. సి లకు ఆయన చేసిన సేవలు గుర్తుండిపోయే విధంగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయించవలసిందిగా మంత్రి కొల్లు రవీంద్ర ను శేకుబోయిన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమం లో బోగిరెడ్డి దుర్గాప్రసాద్, నిక్కు రాధా కృష్ణా, దనికొండ చిన్ని, బెల్లంకొండ రవి,ఎం. రామ రాజు, అన్సారీ, కొండేటి మోహన్, బోయిన సుబ్రహ్మణ్యం,బోగిరెడ్డి సుభాని, ఎం. గోపి, బోయిన రమేష్, తదితర బి. సి. నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేశ్ చొరవ.. ఏపీలో వినాయక మండపాలకు ఉచిత్ విద్యుత్



**అమరావతి,కలంకౌంటర్** : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. దీనిపై స్పందించిన మంత్రి.. సీఎం చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 వేల గణేశ్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ. 25 కోట్ల ఖర్చును ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని కోట్లాది గణేశ్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేశ్ చేసిన వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేక జీవో విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గాదేవి మండపాలకి కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# రాష్ట్ర మంత్రి భరత్ కు స్వాగతం పలికిన ఆర్య వైశ్య సోదరులు



**పుట్టపర్తి,కలంకౌంటర్** : హిందూపూర్ పార్లమెంట్ టిడిపి సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి పుట్టపర్తి నియోజకవర్గం ఆర్యవైశ్య సోదరులు సోమవారం కొత్తచెరువులో ఘనస్వాగతం పలికారు. మంత్రి భరత్ కు గజమాలతో స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్, కొత్తచెరువు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంకటనారాయణ, మాజీ అధ్యక్షుడు ప్రకాష్, పార్థసారథి, శంకర్ బాబు, కోట మహేష్ ,హరి, కేశపురం మల్లికార్జున, మలి కొండ్ల శ్రీధర్, మలికొండ రాజా తదితరులు ఘన స్వాగతం పలికారు.



# ఇది ఆరంభం మాత్రమే: మంత్రి నారా లోకేశ

- మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి
- తొమ్మిది నగరాల్లో 1,003 మంది మహిళలకు లబ్ధి
- మూడు నెలల్లోనే రూ.35 లక్షల ఆదాయం ఆర్జన
- సబ్సిడీతో పాటు ఈఎంఐలలో ర్యాపిడో ప్రత్యేక మినహాయింపు
- విజయవాడలో రోజుకు రూ.700 వరకు సంపాదిస్తున్న మహిళలు
- రాబోయే ఏడాదిలో మరో 4,800 మందికి పథకం విస్తరణకు ప్రణాళిక



**అమరావతి, కలంకౌంటర్** : రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని, ర్యాపిడో భాగస్వామ్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఈ ప్రస్థానంలో ఒక ఆరంభం మాత్రమేనని మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తుందని, వెయ్యి మందికి పైగా మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు..** ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, మెప్మా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు స్వయం ఉపాధి మార్గంలో దూసుకెళుతున్నారు. 'ఒక కుటుంబం %-% ఒక వ్యాపారవేత్త' అనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన స్ఫూర్తితో ఈ ఏడాది మార్చి 8న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మెప్మా, డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళలకు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఆటోలను అందించారు. తొలి దశలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, గుంటూరు సహా తొమ్మిది నగరాల్లో 1,003 కుటుంబాలకు వాహనాలు అందజేశారు. ఈ పథకంలో భాగంగా ర్యాపిడో సైతం తన వంతు సహకారం అందించింది. కొత్తగా చేరిన మహిళా డ్రైవర్లకు మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్లాట్‌ఫామ్ ఫీజులో మినహాయింపు ఇవ్వడంతో పాటు, తొలి ఏడాది పాటు వారి ఈఎంఐలో నెలకు రూ.1,000 అందిస్తోంది. ప్రభుత్వం కూడా స్కూటర్‌కు రూ.12,300, ఆటోకు రూ.36,000 వరకు సబ్సిడీ ఇస్తుండటంతో మహిళలపై ఆర్థిక భారం తగ్గింది.

**మూడు నెలల్లోనే అద్భుత ఫలితాలు..** ఈ పథకం ద్వారా ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో (మే, జూన్, జూలై) 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. విజయవాడకు చెందిన గ్లోరీ మంజు, మాధవి, భవాని వంటి ఎందరో మహిళలు ఈ పథకంతో నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు సంపాదిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఇంటి పనులు ముగించుకుని మిగిలిన సమయంలో పనిచేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం పొందడం ఎంతో ఆనందాన్నిస్తోందని వారు చెబుతున్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, వచ్చే ఏడాదిలో మరో 4,800 మంది మహిళలకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.




Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com